

19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 21 డిసెంబర్ 2024



## గురుకులం పనుల్లో
# అలసత్వం వహించరాదు

### -జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 20 :** గురుకుల పాఠశాల పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.మండలంలోని పెద్దపూర్ గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై మరోమారు శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణం లో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేస్తూ గుంతలు గాని పిచ్చి మొక్కలను గాని పూర్తిస్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు.మున్సిపాలిటి సిబ్బందిని పాఠశాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు సూచించారు.అలాగే విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ శ్రీనివాస్,డిపిఓ, రఘువరన్,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో రామకృష్ణ ,మండల వైద్యాధికారి అంజీత్ రెడ్డీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం
# కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంది



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 20 :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు. శుక్రవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి కేటిఆర్ హైద్రాబాద్ లోని ఈఫార్ములా రేసింగ్ నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకవచ్చారని, ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని, ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ ఫార్ములా రేసింగ్ పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని ప్రతిపక్షాలు కోరితే ఎందుకు చర్చ పెట్టడం లేదని, ఓటుకు నోటు విషయంలో జైలుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ నాయకులను ఎన్ని ఇబ్బందులు పెట్టిన తాము కేసులు ఎదుర్కొంటామన్నారు. అనంతరం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ గత పదేళ్లలో హైద్రాబాద్ నగరాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్ పెంచిందని, ఈఫార్మూలా కేసు విషయంలో మాజీ కేటిఆర్పై అక్రమ కేసులు బనాయించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, నాయకులు ఆనందారావు, గంగాధర్, గంగారెడ్డి, అమీన్ ఉల్ హాసన్, శీలం ప్రవీణ్, వెంకటేశ్వర్రావు, గంగాధర్, సల్మాన్ పాల్గొన్నారు.

## దోపిడి కేసులో
# ఆరుగురు నిందితుల అరెస్ట్

**-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**
**-10 తులాల బంగారం, రూ. 10 వేల నగదు, రెండు బొమ్మ తుపాకీలు స్వాధీనం**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 20 :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన దోపిడికి సంబంధించిన కేసులో అరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను ఎస్పీ వెల్లడించారు. దోపిడీ కేసులో నిందితులైన మున్నేసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య, బక్కెనపల్లి అరుణ్ , యశోద శ్రీనివాస్ , సైదు సహదేవ్, రత్నం మాణిక్యం, ముకునూరి కిరణ్ కుమార్ లు ఒక గ్యాంగ్ గా ఏర్పడి కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రంతో గుప్తా నిధుల కోసం వెతుకుతూ ఉండేవారన్నారు. ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడంతో వారందరూ కలిసి ఎవరన్నా బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామని తుమ్మెనాల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న కాసం ఈశ్వరయ్య ఇంట్లో తాను, అతని భార్య మాత్రమే ఉంటారు, వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే మనకు డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం వేసుకొకున్నారని ఎస్పీ తెలిపారు.ఈ నెల 13 రాత్రి అందరూ కలిసి తుమ్మెనాల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకొని, మంకీ క్యాప్ లు దరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు ఒక నెంబర్ లేని వైట్ కలర్ స్కూటీ, బ్లాక్ కలర్ బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్ళి అర్ధరాత్రి 2.30 గంటలకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర ఉన్నారు. ఉదయం 5.00 గంటలకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అదిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించినట్లు తెలిపారు. ఇంట్లోకి ఈడుచుకెల్లి ఈశ్వరయ్య, అతని బార్యను కూడా కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి వారిని కట్టేశారన్నారు. వారి ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడి చేసుకొని అక్కడి నుండి అటవీ మార్గం ద్వారా పారిపోయి తుమ్మెనలకు చేరుకున్నారన్నారు. అప్పటికే అక్కడ సహదేవ్, రత్నం మాణిక్యంలు ఉన్నారని వెల్లడించారు. జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పోలీసు విచారణలో కొందరు నిందితులను ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గుట్ట దగ్గర ఉన్నారని సమాచారం ప్రకారం 20న ఉదయం 11.00 గం.లకు సహదేవ్ హోటల్ దగ్గర ఆరుగురుని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారన్నారు.నేరాన్ని ఛేదించి నేరస్తులను పట్టుకోవడంలో కృషి చేసిన సిఐ వై. కృష్ణారెడ్డి, ఎస్ఐలు కుమారస్వామి, సదాకర్, శ్రీధర్ రెడ్డి, దత్తాద్రి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్తయ్య, సుమన్, రవి, రమేశ్ నాయక్, లింగారెడ్డి, శివ, పరమేశ్, జలంధర్, టెక్నికల్ టీమ్ ను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినందించి నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.



## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 20 :** సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ధర్మపురి పట్టణం లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బత్తిని అర్జున్ సబ్ జూనియర్స్ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి హన్మకొండలో డిసెంబర్ 31 నుండి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అదేవిధంగా సీనియర్ విభాగంలో కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన జట్టు నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న పాశ్వాన్ అక్షర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయురాలు అటుకుల స్వప్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ..



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 20 :** ధర్మపురి మండలంలోని రాయపట్నం ఇప్పలపల్లిలో ని ప్రాథమిక పాఠశాలలో మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాందేని మొగిలి సూపర్వైజర్ రమా అంగన్వాడీ టీచర్స్ రాజాగంగు సువర్ణ పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్, విజయలక్ష్మి దొమ్మటి మౌనిక, చిలుక వెంకటేష్, ఘంటసాల వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో డ్రంక్ అండ్ డ్రైవ్

**-పట్టుబడితే శిక్షతోపాటు జరిమానా**



**చురకలు ప్రతినిధి శంకరపట్నం డిసెంబర్ 20 :** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తులకు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు కేశవపట్నం ట్రైని ఎస్సై సుమన్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి,ఎస్సై కొత్తపల్లి రవి ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.సుమన్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.అలాగే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు.ఎన్నో రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించడం మూలంగా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడిన సంఘటనలు ఉన్నాయని, హెల్మెట్ ఆవశ్యకత గుర్తించి ధరించడం అలవర్చుకోవలన్నారు.ట్రాఫిక్ రూల్స్ తూచా తప్పకుండా ఫాలో అవ్వాలని,రూల్స్ బ్రేక్ చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## యువతి వివాహానికి చేయూత

**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 20 :** మెట్ పల్లి పట్టణంలోని శాంతినగర్కు చెందిన మహేశ్వరి అనే నిరుపేద యువతి వివాహానికి ఫ్రెండ్స్ చారిటేబుల్ ట్రస్టు సభ్యులు చేయూతనందించారు. శుక్రవారం యువతి వివాహానికి అవసరమైన పుస్తె, మట్టెలు, పట్టుచీరను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్, కౌన్సిలర్ బంగారు కాళ్ల కిషోర్, సభ్యులు గడ్డం రవి, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ప్రగతి పట్ల ఉపాధ్యాయులు దృష్టి సారించాలి

**-ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**
**-తరగతి గదిలో చరవాణిలు నిషేధం**
**-జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 20 :** ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తరగతుల ప్రతి విద్యార్థి ప్రగతి పట్ల ఉపాధ్యాయులు దృష్టి సారించాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు.శుక్రవారం రాయికల్ మండలంలోని తాట్లవాయి స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.పాఠశాలల్లో శిక్షణ పొంది నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులకు కొదవలేదని, ఉపాధ్యాయులందరికీ తగినంత స్వేచ్ఛనిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన అందించాలని సూచించారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి నైపుణ్యం పెంపొందించడం కొరకు ఉపాధ్యాయులుగా ఇన్నోవేటివ్ ఆలోచనలతో ముందుకు సాగాలనన్నారు. చదువుతో పాటు పిల్లలకు ఆటలు, క్విజ్ సాంస్కృతిక కార్యక్రమాలు లాంటివి నిర్వహణతో హాజరు శాతాన్ని పెంచవచ్చని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి తరగతి గదిలో చరవానిలు వాడరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్,ఉపాధ్యాయులు మచ్చ శంకర్,కడార్ల రాజేందర్,శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, శ్రీధర్,నరేష్, జగన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ బాధ్యతలకు భయపడి

# ఇంటికి రాకుండా.. పదేళ్లుగా సౌదీలోనే...

**-ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేననే ఫోబియాతో ముఖం చాటేసిన వ్యక్తి..**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల , డిసెంబర్ 20 :** కుటుంబ బాధ్యతలకు భయపడి, ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేననే మానసిక ఒత్తిడి ఫోబియాతో స్వదేశానికి రాకుండా.. గత పదేళ్లుగా సౌదీ అరేబియాలోని తలదాచుకుంటున్న ఒక గల్ఫ్ కార్మికుడి విషయం వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట కు చెందిన గూడూరి భూమేశ్వర్ పదేళ్ల క్రితం ఏప్రిల్ 2014 లో సౌదీ అరేబియాకు వెళ్ళాడు. ఇండియాకు రావడానికి విముఖత చూపుతున్న భూమేశ్వర్ ను స్వదేశానికి వాపస్ తెప్పించాలని అతని భార్య గూడూరి లత శుక్రవారం హైదరాబాద్ లో ప్రవాసీ ప్రజావాణి లో వినతి పత్రం సమర్పించారు. ఆమె వెంట ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ అడ్వయిజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, గ్రామ ప్రముఖుడు తిప్పర్తి పుల్లయ్య చారి ఉన్నారు. భూమేశ్వర్ చాలా ఏండ్లుగా సౌదీ నుంచి ఫోన్ చేయకపోవడం వలన... అసలు బతికి ఉన్నాడో లేదో తెలియని పరిస్థితిలో తానూ, తన ముగ్గురు కూతుళ్లు తీవ్రమైన మానసిక క్షోభ అనుభవించామని భార్య గూడూరి లత ఆవేదన వ్యక్తం చేశారు. సౌదీలో ఉన్న తమ గ్రామస్తులు, తెలిసినవారు ఇటీవల అతన్ని ముహాయిల్ అభా ప్రాంతంలో వెతికి జాడ తెలుసుకున్నారని, ఇండియాకు రావడానికి విముఖత చూపుతున్నాడని ఆమె వాపోయారు.తన ముగ్గురు కూతుళ్లు మౌనిక (ఎంసీఏ మొదటి సంవత్సరం), మానస (బీటెక్ మూడో సంవత్సరం), సహస్ర (ఏడవ తరగతి) చదువుతున్నారని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని తన భర్త గూడూరి భూమేశ్వర్ ను సౌదీ నుంచి ఇండియాకు వాపస్ తెప్పించాలని, తమ పిల్లల చదువుకు సహాయం చేయాలని లత విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 20 :** గురుకుల విద్యార్థులకు అండగా ప్రభుత్వం ఉంటుందని, గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తామని మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపూర్ గురుకుల పాఠశాలను మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా తో కలిసి సందర్శించారు. పాఠశాల లో సౌకర్యాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం గురుకుల పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని వసతుల కల్పన కు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవ దళ్ అధ్యక్షుడు అందే మారుతి, కల్లెడ గంగాధర్, గద్దల భారత్, అమ్ముల పవన్ లు పాల్గొన్నారు

### గురుకుల పాఠశాలను

# సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 20 :** మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు అస్వస్థత కు గురికావడంతో శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాలను విద్యార్థుల గదులను పరిశీలించిన అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు సరైన భోజనం అందించాలని యాజమాన్యానికి సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని పాఠశాల పరిసరాల ప్రాంగణంలో ఏవైనా విష కీటకాలు కనబడితే ఇక్కడి వారికి తెలియజేయాలని జిల్లా సంబంధిత ఉన్నత విద్యాధికారులతో చరవాణిలో మాట్లాడి భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లాల దశరథ్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (20) :** కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును ఉప సంహరించు కోవాలని ఇబ్రహింపట్నం భిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లాల దశరథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎలాల దశరథ్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన ఈ ఫార్ములా అక్రమ కేసును ఖండిస్తూ కక్ష సాధింపు చర్యలను మానుకొని మీరు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వృద్ధులకు పింఛన్ 2వేల నుండి 4 వేలకు పెంచాలని, గురుకుల పాఠశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేమురి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ కో ఆప్షన్ ఎల్లేటి చిన్నారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు నేమురీ నరేష్, నాయకులు జాజల జగన్ రావు, బొమ్మెన గణేష్, అసతి పెద్ద రాజం, రహీం, గజ్జ రాజేష్, పడాల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ





**చురకలు ప్రతినిధి,కోరుట్ల డిసెంబర్,20 :** కోరుట్లలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ కోరుట్ల ఎమ్మార్వో ఇట్యాల కిషన్ చేతులు మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా కోరుట్ల నర్సింగ్ హోమ్. స్త్రీ వైద్య నిపుణుల అసోసియేషన్, కోరుట్ల మెటుపల్లి అధ్యక్షురాలి డాక్టర్ స్వీతి అనూప్ చేతులు మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కోరుట్ల తహసిల్దార్ ఇట్యాల కిషన్, స్త్రీ వైద్య నిపుణుల అసోసియేషన్, కోరుట్ల మెటుపల్లి అధ్యక్షురాలు డా. స్వీతి అనూప్.క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ, అభివృద్ధి, మరియు వారి సామాజిక స్థాయి పెంపునకు అవసర మైన అంశాలపై చర్చ జరిగింది, "మైనార్టీ హక్కులపై అవగాహన పెంచే కార్యక్రమాలు సమాజంలో శ్రేయస్సుకు దోహద పడతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, "ముస్లింలు తమ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలి. సామాజిక సమతా సాధనకు ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమైనవి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అనూప్ రావు. నయబ్ తహసిల్దార్ ఫరూఖ్. రాజేందర్ రావు,వెంకటేష్ ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఎన్నికల అవగాహన

**-ఓటింగ్ ద్వారా అధ్యక్షుల ఎంపిక**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 20 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం విద్యా ర్థులకు ఎలక్షన్ నిర్వహించి విద్యార్థిని విద్యార్థుల నుండి ఒక్కొక్కరిని అధ్యక్షులుగాఎన్ను కొన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ తెలిపారు. ప్రజా స్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఆయుధం లాంటిదని, పారదర్శక పాలన, మంచినాయ కులను ఎన్నుకోవాలన్న ఓటుతో నేసాధ్యమని,విద్యార్థుల్లోనాయ కత్వ పటిమను పెంచడానికి ఈ ఎన్నికలు నిర్వహించడం జరిగిం దని సతీష్ తెలిపారు. విద్యతో పాటువిద్యార్థులకుప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికల కార్యక్ర మం గురించి అవగాహన కల్పిం చేందుకు ఈ కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు.ఎన్నికల అధికా రులుగా మమత, సాహితి లు పర్యవేక్షకులుగా జ్యోతి తో ఉపాధ్యాయులు మల్లీశ్వరి, సమత పోటీలో పాల్గొన్న విద్యార్థులను ఉత్తేజపరిచారు. అధ్యక్షులుగా శ్రాద్విక్, అధ్య క్షురాలుగా సహస్ర ఎన్నికయ్యా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. శహిదొద్దిన్,ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, అంజలి,కార్తీక, శిరీష, నవ్య, అనూష, మంజు భార్గవి, శ్రీలేఖ, స్వప్న, సువర్ణ, వనజ,రజిత, ఆండాల్ తదితరు లు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాసానికి చేయూత




**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 20 :** జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాల్మీకి ఆవాసం నూతన భవన నిర్మాణానికి చేయూతనందించారు. జగిత్యాల పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత వసతి కల్పిస్తూ క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ.51000 తమ వంతు సహాయంగా అందించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుల ఆరోగ్యం,సంక్షేమం కోసం కృషి చేయడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా ఎంతోమంది చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తూ విద్యాదానం చేస్తున్న వాల్మీకి ఆవాసానికి తమ వంతు సహాయంగా రూ.51,000 లు అందించామని భవిష్యత్తులో కూడా ఆవాసానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అదేవిధంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు,భాగ్యరాజ్ ఫంక్షన్ ప్యాలెస్ అధినేత ములాసపు రాజన్న వ్యక్తిగతంగా ఆవాస భవన నిర్మాణానికి రూ.51000 అందించారు.ఆవాస భవన నిర్మాణానికి చేయూతనందించిన ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఆవాస నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర నర్సయ్య, పరంధామ్, కౌన్సిలర్ కూసరి అనిల్, ఆవాస కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం,మదన్ మోహన్ రావు, సభ్యులు డాక్టర్ భీమనాత్ని శంకర్, సిరిపురం శ్రీనివాస్,అశోక్ రావు,సంపూర్ణా చారి, గుండా సురేష్, వెంకటేశ్వర రావు,చిత్తారి మధుకర్,మల్లేశం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి వైఖరిని ఖండిస్తూ తాహసిల్దార్‌కు వినతిపత్రం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్(20) :** పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ భిఆర్ అంబేద్కర్ పై బిజెపి నేత కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి సభ్యులు చేపట్టిన నిరసనను అడ్డుకొని ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారిపై దాడికి పాల్పడి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు శుక్రవారం రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇబ్రహీంపట్నం మండల తహసిల్ధర్ ప్రసాద్ వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగం గంగాధర్,ఎఎంసి ఛైర్మన్ బొరిగం రాజు,ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట రెడ్డి,కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి,ముక్కెర వేణుగోపాల్,మాజీ సర్పంచులు లక్కం నర్సక్క, గంగాధర్,మాజీ ఉప సర్పంచులు రాజేష్,రాజ్ కుమార్,నల్ల రామరాజు, ఇట్టేడి శ్రీనివాస్,రామనుజం,గుమ్మల రమేశ్, జలేశ్,రమేశ్, బండిరాజేష్,రాజు,సాగర్,మహిపాల్,అశోక్,వాల్గొట్ నరేష్,హరీశ్ యాదవ్ మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నంలో అయ్యప్ప స్వామి పడిపూజ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలో శుక్రవారం ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఆడంబరంగా జరిగింది. గ్రామనికీ చెందిన మేడి రంజింత్ గౌడ్ స్వామి ఇంట్లో సౌడల వినోద్ గురుస్వామి కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గౌడవేనీ సమ్మరావు,వాల్గోట్ నరేష్, గుడ ముత్యం రెడ్డి, దాసరి మెహన్, ఎలేటి రమేష్ రెడ్డి,ఎలేటీ అనంద్,అవుల శ్రీకాంత్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో పార్క్ చేసిన వాహనాలను పిఎస్‌కు తరలింపు



**చురకలు విలేకరి, మల్యాల, డిసెంబర్ 20 :** మల్యాల క్రాస్ రోడ్డులో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన ఆర్టిసి బస్టాండ్లో కొందరు వాహనదారులు తమ వాహనాలను పార్క్ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని పోలీసులకు కొందరు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన మల్యాల పోలీసులు శుక్రవారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో బస్టాండ్లో పార్క్ చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలను బస్టాండ్లో పార్క్ చేయవద్దని, ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టిసి బస్టాండ్ నిర్మించారని, వాహనాలను పార్క్ చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కల్గించవద్దన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్త కాదు..

**-సంవత్సర కాలంలోనే ప్రభుత్వ వ్యతిరేకత**
**-అనుభవం లేని పాలన నడుస్తోంది**
**-డీసీఎంఎస్ చైర్మన్ ఏల్లాల శ్రీకాంత్ రెడ్డి**



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 20 :** తెలంగాణ పోరాటం కోసం అనేక పోరాటాలు చేసి కేసుల పాలైన తమకు కేసులు కొత్త కాదని, ఎన్ని కేసులైన ఎదుర్కొంటామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పించుకోవడం కోసమే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సౌకర్యాలు కల్పించామని ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, మండల నాయకులు వరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసామని తెలిపారు. నేడు ఉన్న ప్రభుత్వం పోలీసులపై కేసులపై ఆధారపడి పని చేస్తుందని, కేవలం కక్ష సాధింపు కోసమే కేటీఆర్ ను అరెస్టు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఫార్ములా ఈ రేసింగ్ కు కేటీఆర్ కు ఎటువంటి సంబంధం లేదని, తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించి హైదరాబాద్ ను విశ్వ నగరంగా మార్చేందుకు కెసిఆర్ కృషి చేశారని, ఫార్ములా ఈ రేసింగ్ ద్వారా రాష్ట్రానికి అనేక పెట్టుబడుల ఆకర్షించేందుకు కృషి చేశారన్నారు. ఈ రేసింగ్ ద్వారా రాష్ట్రానికి 700 కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అవగాహన లేని అనుభవం లేని పాలన సాగుతుందని కేవలం ప్రజలను దారి మళ్లించేందుకే రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సంవత్సర కాలంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చిదరించుకుంటున్నారని, గతంలో కేసీఆర్ పాలన బాగుందని ప్రజలు ఆలోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ పాలనలో 60 సంవత్సరాల్లో కానీ అభివృద్ధిని చేసి చూపించామన్నారు. నిబంధనలకు అనుగుణంగానే ఫార్ములా ఈ రేసింగ్ కంపెనీకి నిధులు కేటాయించారని దాంట్లో ఎలాంటి తప్పిదం జరగలేదని తెలిపారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం చర్చకు ఆదేశించాలి కానీ తెలంగాణ అసెంబ్లీలో ఫార్ములా ఈ రేసింగ్ పై చర్చలు జరపాలని బిఆర్ఎస్ పార్టీ పట్టు పట్టిందని దీని ద్వారా ఎవరు తప్పు చేశారని ప్రజలకు తెలుస్తుందన్నారు. ఏనాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసులకు భయపడలేదని ఎన్ని కేసులైన ఎదుర్కొంటామని తెలిపారు. సంవత్సర కాలంలో ప్రజలను పీడించుకొని ఉత్సవాలు జరిపిన కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్,పట్టణ బిఆర్ ఎస్ అధ్యక్షుడు ఆకుల రాజేశ్, కౌన్సిలర్లు అయ్యారి వేణుగోపాల్, తరాల కార్తీక్,బండారి అశోక్,యూనిస్ నాయకులు ఓడ్నాల మల్లేశం,చిలివేరి శ్యామ్, జెట్టి రాజన్న చీర్నేని నరసయ్య సంగి శ్రీనివాస్,వేముల నరేష్, బండారి రంజిత్ విజయ్ గొల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 20 :**

మెట్ పల్లి మండల పెద్దాపూర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులు వరుసగా పాము కాట్లకు గురైతుండడంతో శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ తో పాటు బీజేపీ నాయకులు పాఠశాలను సందర్శించారు. ఈ మేరకు సురభి నవీన్, మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డిలు మాట్లాడుతూ ఇదివరకు జరిగిన ఘటన పై నేరుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎటువంటి ఫలితం లేదని ఒక సంవత్సరంలోనే నలుగురు విద్యార్థులు పాముకాటుకు గురవడం, ఇద్దరు విద్యార్థులు మరణించడం ఇదే సంఘటనలు పునరావృతమవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వకు విద్యా వ్యవస్థ మీద చిత్తశుద్ధి లేదని ఈ ఘటనలపై పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక భాధ్య వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, మారు జనార్ధన్, బొడ్ల రమేష్, భోగ గంగాధర్, ఇల్లెందుల శ్రీనివాస్,తుకారం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగా గౌరీ శంకరుల కళ్యాణం

**-లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-అన్నప్రసాదం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో గోదావరి నదిపై ఉన్న గంగా గౌరీ శంకరుల ఆలయంలో 22వ వార్షిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి శుక్రవారం అర్చకులు ఓంకార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి అలయ మండపంలో లోక కళ్యాణం కోసం శాంతి యజ్ఞం నిర్వహించారు. అనంతరం గంగా గౌరీ శంకరుల ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కళ్యాణ మండపంలో వేదమంత్రో చరణ మధ్య కళ్యాణం నిర్వహించారు.మహిళలు అమ్మవారి కీ స్వామివారికి ఓడి భియ్యం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. కాగా తహశీల్దార్ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు జువ్వాడీ కృష్ణా రావు,ఎఎంసి చైర్మన్ లు కున గోవర్ధన్, భోరిగాం రాజు,ఎంఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి లు ప్రత్యేక పుజలు నిర్వహించారు.అనతరం పలువురిని అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో దేవదాయశాఖ ఇఓ విక్రమ్ గౌడ్ ,అర్చకులు ఓంకార్ శర్మ,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సాన గంగారెడ్డి,అభివృద్ధి సభ్యులు బెల్లల నరేష్, గాదె రాజన్న,జిందం గంగాధర్,నిరటి రథన్,అవుట్ల సత్యం, ఉత్సవ కమిటీ సభ్యులు అక్కిన పెల్లి శంకర్,కల్లెడ గంగాధర్,దాసరి రాజన్న, భక్తులు దాసరి గంగనర్సయ్య,అవుట్ల లక్ష్మణ్, కున రాకేశ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 20 :** గురుకులాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బొల్లారం వినోద్ కుమార్ అన్నారు. మెట్పల్లి మండలంలోని పెద్దపూర్ గురుకులంలో పాముకాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థులను ఎస్ఎఫ్ఎస్ఐ నాయకులు శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాల్లో, హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో పాముకాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందితే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించి చర్యలు చేపడుతామని తెలిపారని, ఇప్పటికీ విద్యార్థులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం స్పందించి గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య. వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్రమాలిక్, తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల గుట్టల్లో గుర్తుతెలియని శవం?

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 20 :** ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామం నుండి సారంగాపూర్ వైపు వెళ్లే గుట్టల్లో గుర్తుతెలియని శవం లభించినట్లు వదంతులు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. నేరెళ్ల గ్రామంలోని గుట్టల్లో జన సంచారం లేని ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తిని కాల్చి చంపినట్లు, హత్య చేసి భూమిలో పూడ్చినట్లు పలు వదంతులు వినబడుతున్నాయి. మహారాష్ట్రకు చెందిన వ్యక్తిని హత్య చేసి ఉంటారని పలువురు అంటుండగా, అక్కడ తరచు జూదం అడుతుంటరని అక్కడ గొడవ జరిగి హత్య జరిగినట్లు వదంతులు వినిపిస్తున్నాయి. హత్య జరిగిన స్థలం అటు సారంగపూర్ కు వస్తుందని ధర్మపురి స్టేషన్ కు వస్తుందని సరిహద్దు కారణంగా పోలీసులు వెళ్లలేదని తెలుస్తుంది. గురువారం ఇద్దరు వ్యక్తులను పోలీసులు విచారణ, వివరాల కోసం స్టేషన్ పిలిచినట్లు నేరెళ్ల లో చర్చించుకుంటున్నారు. పోలీసులను వివరణ కోరగా వదంతులు వస్తున్నాయని తెలిసిందని, తమకు ఎటువంటి పిర్యాదులు రాలేదని ఏదైనా సమాచారం ఉంటే తెలుపుతామన్నారు.

## పెంపుడు శునకానికి ఘనంగా బారసాల



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 20 :** జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన అయ్యోరి సుధాకర్ రేవతి దంపతుల సీజ్ జాతికి చెందిన పెంపుడు శునకం 5 శునక పిల్లలకు జన్మనించింది. ఈ సందర్భంగా ఆ దంపతులు శునకాలను ఉయ్యాలలో పడుకోబెట్టి పాటలు పాడుకుంటూ ఘనంగా భారసాలను నిర్వహించి వచ్చిన అథితులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యోరి రాజ్ భగత్, రేవతి, హరిప్రియ, అనూష, గుండేటి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి సన్మానం



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 20 :** మల్లాపూర్ మండల నూతన ఎస్ఐగా  బాధ్యతలు స్వీకరించిన కె. రాజును మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్లో ఎస్ఐని  శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెరా రాజశేఖర్ రెడ్డి, రాజాన్నసర్6యాదవ్, పుప్పాల రాకేష్, పెద్ద రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గంగుల దిష్టిబొమ్మ దహనంపై టిఆర్ఎస్ నేత హరిశంకర్ ఖండన

చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 20 : .కాంగ్రెస్ నాయకులు.. కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్ అన్నారు.నేడు నగరంలోని 37వ డివిజన్లో మీకోసం కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లహరి శంకర్ మాట్లాడుతూ... నిన్న అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కు మధ్య జరిగిన చర్చ నేపథ్యంలో ... కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అసెంబ్లీలో జరిగిన చర్చను రాజకీయం




చేస్తూ.. మంత్రి దగ్గర మెప్పు పొందాలని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ దిష్టిబొమ్మను దహనం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు... ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడాన్నిబట్టి చూస్తే.. కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉన్నారా... ప్రతిపక్షంలో ఉన్నారా... అనే అనుమానం ప్రజలకు తలెత్తుందని అన్నారు.కరీంనగర్ శాసనసభ్యులు ఓటమెరుగని నాయకుడని కౌన్సిలర్ గా, కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా, ప్రజల మన్ననలను పొందాడని..వారన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బీసీ గురుకుల పాఠశాలలకు ఎన్నో సేవలు చేశారని, అదేవిధంగా కరీంనగర్ నియోజక వర్గానికి ఎన్నో కోట్ల రూపాయలు తెచ్చి కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుంభకోణాలు అవినీతి బయట పెట్టినందుకే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఈ రేస్ కేసు కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యకు పాల్పడుతుందని, వారిపై నమోదు చేసిన కేసే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని, దాని నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రజల పక్షన పోరాడుతున్నటువంటి బి ఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు ధోరణితో కేసులు పెడుతున్నారని అన్నారు. కేటీఆర్ పై నమోదు చేసిన కేసు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలి అని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు ఈ కార్యక్రమంలో నగర పార్టీ ప్రధాన కార్యదర్శి గద్దం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ శాఖ కార్యదర్శి వాజిద్, యూత్ సెక్రటరీ సాయి, కరీంనగర్ నియోజకవర్గం యూత్ సెక్రటరీ గంగాధర చందు, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరే రవి, జల్లోజి శ్రీనివాస్ నాయకులు సత్తినేని శ్రీనివాస్, ఒడ్నాల రాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

**-సిపిఐ నేతల డిమాండ్**

చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 20 : భారత పార్లమెంటు లో అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద మనువాద హోం మంత్రి అమిత్ షా వెంటనే ప్రజల క్షమాపణ చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన హోం శాఖ మంత్రి ఈ విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.అంబేద్కర్ ను




అభిమానించే కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల, మైనార్టీల మనోభావాలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని అవి ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. గతంలో బిజెపి నాయకులు 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పలు దఫాలో పేర్కొన్నారని ఇప్పుడు అదే రాజ్యాంగ నిర్మాత పై అనుచిత వ్యాఖ్యలు దానికి నిదర్శనం అన్నారు. అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ పై దాడి అంటే రాజ్యాంగం పైన దాడి అని ప్రతి ఒక్క పౌరుడు భావించాలన్నారు.వెంటనే బిజెపి ప్రభుత్వం అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు.భారత రాజ్యాంగ నిర్మాత పై వ్యంగంగా మాట్లాడిన బిజెపి నాయకుడు అమిత్ షా మనువాద ధోరణిని పార్లమెంట్లో చూపించారని వెంటనే ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఆందోళన దేశవ్యాప్తంగా చేస్తామని వారు హెచ్చరించారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వాక్యాలను సుమోటాగా తీసుకుని ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-ఉద్యోగుల క్రమబద్ధీకరణ హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి**

**-కరీంనగర్లో ఉద్యోగుల నిరవధిక సమ్మె కు మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లిరఘునాథ్ సంఘీభావం**

చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 20 : సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల




క్రమబద్ధీకరణ ను వెంటనే చేపట్టాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు శుక్రవారం రోజున రఘునాథ్ సంఘీభావం ప్రకటించి, సమ్మె దీక్ష శిబిరంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదన్నారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తున్నారన్నారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సమస్యలను పరిష్కరిస్తాం

**-మంథని ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20 : మంథని బస్ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలను పరిష్కరిస్తామని మంథని ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారందయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం కు మంచి స్పందన లభించింది. శుక్రవారం రోజున జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కి వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు తమయొక్క సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగింది .ఇందులో దాదాపు 15 మంది ప్రయాణికులు ఫోన్ ద్వారా తమ యొక్క సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగింది. అందులో ఒక ప్రయాణికుడు మంథని జమ్మికుంట నైట్ అవుట్ సర్వీసు పునరుద్ధరించమని అడుగగా కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉన్నందున బస్సులు వచ్చిన పిదప పై అధికారుల సూచన మేరకు పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. మరొక ప్యాసింజర్ మంథని టు పలిమెల సర్వీసు ఆపరేటివ్ చేయమని కోరడం జరిగింది. మరియు మహాదేవపూర్ నుండి ఇద్దరు ప్రయాణికులు కాళేశ్వరం టు వేములవాడ సర్వీసు ఆపరేట్ చేస్తే ప్రయాణికులు పెరిగే అవకాశం ఉందని సూచించడం జరిగింది. ఒక ప్రయాణికుడు పెద్దపెల్లి నుండి మంథని కి భాగ్యనగర్ ట్రైన్ లింకు ఉండేలా ఏదైనా ఒక సర్వీస్ చూడగలరని కోరడం జరిగింది. ఇట్టి విషయాలన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు తమ యొక్క కోరికలు నెరవేర్చే విధంగా ప్రయత్నిస్తామని డిపో మేనేజర్ వి .శ్రావణ్ కుమార్ తెలపడం జరిగింది.

# వారసంతను ఆది వరహాస్వామి రోడ్డుకు మార్చండి

**-ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 20 : కమాన్పూర్ మండల కేంద్రంలోని శుక్రవారం జరిగే వారసంతను శ్రీ ఆది వరహాస్వామి వెళ్లే రోడ్డుకు మార్చాలని టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం స్థానిక ఎంపీడీవో జి లలితకు వినతి పత్రం అందజేశారు.గతంలో కేవలం చిన్నగా ఉన్న సంత నేడు ప్రధాన రోడ్డుపై పూర్తిగా విస్తరించిందని దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. బస్సులు మరియు ఇతర ఇతర వాహనాలు వచ్చిన సమయంలో ప్రమాదాలు జరిగే జరిగేందుకు ఆస్కారం ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్కు సైతం వినతిపత్రం అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ మండల యువత అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోల్దాసరి సాయికుమార్, తోట రాజ్ కుమార్, ఎలా బోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల దృశ్య విద్యుత్ అంతరాయం

**-ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**



చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (20) : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదూర్ గ్రామంలోని సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు శనివారం జరుతున్నందున ఇబ్రహింపట్నం, గోదూర్,తిమ్మపూర్ గ్రామలలోని విద్యుత్ వినియోగ దారులు సహకారించాలని ఎఇ సతీష్ శుక్రవారం పేర్కొన్నారు. ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు కరెంట్ నిలిపివేయడం జరుగుతుంది. కావున ఈ ఫీడర్స్ పరిదిలో గల విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించాలని ఎఇ కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**-జనవరి మొదటి వారంలో కరీంనగర్‌కు వస్తానని ముఖ్యమంత్రి హామీ**
**-రాజేందర్ విన్నపానికి సీఎం సానుకూల స్పందన**
**-అభివృద్ధి పనులతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా ముఖ్యమంత్రితో చర్చించిన రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో హైదరాబాద్ లోని అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పటిష్టత, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై ముఖ్యమంత్రితో రాజేందర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. కరీంనగర్ పర్యటనకు రావాలని ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. రాజేందర్ రావ్ విన్నపానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. జనవరి మొదటి మొదటి వారంలో కరీంనగర్ కు తప్పకుండా వస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తన పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో సమన్వయం చేసుకోవాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేయాలని రాజేందర్ రావు ముఖ్యమంత్రిని కోరారు. ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాగుతు న్నాయని, వివిధ పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ దినపత్రికల్లో మీరు రాస్తున్న ఆర్టికల్స్ అద్భుతంగా ఉంటున్నాయని, చక్కగా రాస్తున్నారని రాజేందర్ రావును ముఖ్యమంత్రి అభినందించారు. ఆర్టికల్స్ ను తాను క్షుణ్ణంగా చదువుతున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇదే ఒరవడిని నిరంతరం కొనసాగించా లని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మరిన్ని ఆర్టికల్స్ రాయాలని ముఖ్య మంత్రి రాజేందర్ రావుకు సూచిం చారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరం తరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రికి రాజేందర్ రావు వివరించారు. ఇందుకోసం నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ముందుకు వెళు _న్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రాజెక్టులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటా ప్రజలకు అవగాహన కల్పించేం దుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి దృష్టికి రాజేందర్ రావు తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను గ్రామ గ్రామానా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని వివరించారు.అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో కాంగ్రెస్ పార్టీ పటిష్టత, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలపై ప్రత్యేకంగా మాట్లాడడం ఆనందం కలిగించిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. జనవరి మొదటి నెలలో కరీంనగర్లో పర్యటి స్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పర్యటనకు సంబంధించి సమన్వ యం చేసుకోవాలని సూచించారని చెప్పారు. ఇంకా అనేక విషయాలపై ముఖ్యమంత్రి తో చర్చించానని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం పునః నిర్మాణానికి భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత దేవాలయ పునః నిర్మాణానికి స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది.గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద శర్మ, దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది,ఎల్లారెడ్డిపేట స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు నాగుల ప్రదీప్ గౌడు నిర్మాణ కమిటీ అధ్యక్షులు పందిళ్ళ లింగం గౌడు, మండల గౌడ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరిగింది. అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లతో పాటు గ్రామం లోని కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని శ్రీ రేణుక మాతకు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్త కోటికి స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం వితరణ చేశారు.శ్రీ రేణుక మాత ఆలయపునః నిర్మాణానికి దాతల సహాయాన్ని అర్థిస్తున్నామని గౌడ సంఘము నిర్మాణ కమిటీ అధ్యక్షులు పందిల్ల లింగం గౌడ్ గౌడ సంఘం జిల్లా డైరెక్టర్ గంట వెంకటేష్ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమానికి ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు నంది కిషన్, రెడ్డి సంక్షేమ సంఘం గుండాడి వెంకట్ రెడ్డి , వైశ్య సంఘం అధ్యక్షులు బొమ్మకంటి రవీందర్ గుప్తా, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు రాపెల్లి దేవాంతం , వైశ్య సంగం అధ్యక్షులు బొమ్మ కంటి రవీందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట కార్తీకు గౌడు , స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు గంట ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో, బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సందుపట్ల లక్ష్మారెడ్డి, లు హాజరయ్యారు.శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని వారు వేడుకున్నారు.

# కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 20 :** రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కళ్యాణం సందర్భంగా ఉత్సవమూర్తుల ను అలంకరించి వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం సమయంలో స్వామి,అమ్మవార్ల మంగళసూత్రధారణ,తీర్థ ప్రసా దాలు,ప్రత్యేక హారతులు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుక అత్యంత ఆధ్యాత్మికంగా సాగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ



కమిటీ అధ్య క్షులు మచ్చ నారాయణ, ఉపాధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ మచ్చ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బాలె శేఖర్, తుమ్మల సదాశివరెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ కన్నాక మహేందర్, పురోహితులు శ్రీకాంత్, వేణుగోపాల స్వామి, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**చురకలు ప్రతినిధి కరీంనగర్,డిసెంబర్ 20 :** పాండిచ్చేరి రాష్ట్రంలోనున్న పాండిచ్చేరి ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రతిసంవత్సరం ప్రదానం చేసె డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రస్తుత 2024 సంవత్సరానికి గాను కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాల&కళాశాల బాలురు-1లో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న డా.ఒల్లాల.శ్రీనివాస్ కి పాండిచ్చేరి లో జరిగిన అంతర్జాతీయ సెమినార్ లో ప్రదానం చేసారు.డా.ఒల్లాల శ్రీనివాస్ ఆంగ్లభాషను సులభంగా భోదిస్తూ విద్యార్థుల్లో ఆంగ్లభాష నైపుణ్యాన్ని పెంపొదిస్తూ,విద్యార్థులకు ఆంగ్లభాషాపట్ల ఆసక్తిని రేకిత్తిస్తున్నారు.ఈవిధంగా డా.ఒల్లాల శ్రీనివాస్ ఆంగ్లభాషాలో విద్యార్థులకు వినూత్నంగా భోదిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్దికై పాటు పడుతున్నారు. అంతేకాకుండా ఇదివరకు అనేకా అంతర్జాతీయ జాతీయ పురస్కారాలు పొందారు.అనేకా అంతర్జాతీయ జాతీయ సెమినార్ల లో ఇరవైకి పైగా పరిశోధన పత్రసమర్పణాలు చేస్తూ ఆంగ్లభాషాలో అనేకా వర్కషాపులను నిర్వహిస్తూ రిసోర్స్ పర్సనుగా కూడా పనిచేస్తున్నారు. ఈ పురస్కారం పొందిన డా.శ్రీనివాస్ ని మైనారిటీ గురుకుల పాఠశాల సమన్వయకర్త కె.సురేష్,పాఠశాల ప్రిన్సిపాల్ వి.మహేష్, ఉపాధ్యాయబృందం శుభాకాంక్షలు తెలిపారు. ఇలానే ఇంకా మరెన్నో పురస్కారాలు పొందాలని వారు ఆకాంక్షించారు.

# అయోడిన్ లోపంపై అవగాహన కార్యక్రమం





**చురకలు విలేకరి,ముస్తాబాద్, డిసెంబర్ 20 :** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ అఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో పల్లె దవాఖానా లో అయోడిన్ లోపం కారణం గా కలిగే రుగ్మతల గురించి అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు..అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో,పిల్లల్లో మందబుద్ది,శారీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్,థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని,ప్రజలు,విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు,రొయ్యలు,మరియు కూరగాయలు, పాలు,నాణ్యమైన పౌష్టిక ఆహారం,మంచి భోజనం తీసుకోవాలని వివరించారు .ఇట్టి కార్యక్రమంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్,ఓ ఆర్ డబ్ల్యు బాబు,సంగీత, మరియు ఏ ఎన్ ఏం రేఖ,ఆశ కార్యకర్తలు గంగలక్ష్మి,కల్పన,దేవలక్ష్మి, సుజాత,లావణ్య,మాధవి,గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లులు,యుక్త వయస్సు మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 20 :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్య ఉపాధి రంగాలను అభివృద్ధి చేయడానికి తమ ప్రజా ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకతను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్లను రూపొందించామని తెలిపారు. విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మహిళా సంక్షేమానికి మహాలక్ష్మి పథకం ద్వారా కొత్త పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఏడాది ప్రజా ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, అర్హులైన వారికి ఉచిత విద్యుత్తు, సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ ను అందించడం జరిగిందని గుర్తు చేశారు. అంతేకాకుండా గూడులేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నామన్నారు. కచ్చితంగా అర్హులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేసి కొత్త చరిత్రను తిరిగి రాసిందని, రైతు భరోసా విధివిధానాలను సైతం రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం తరపున ఏడాదికి రూ. 12,000 ప్రభుత్వం అందించనున్నారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేసి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, కానీ తమ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను సైతం ప్రక్షాళన చేస్తుందని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ఇటీవల ప్రభుత్వం కొత్త మెనూ ప్రకటించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడానికి ఇప్పటికే ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించిందని తెలిపారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. అలాంటి పొరపాట్లు తమ ప్రభుత్వం పునరావృతం చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు చిప్ ఆధారితంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వనుందని, వచ్చే ఏడాది సంక్రాంతి నుండి రేషన్ కార్డు పైన సన్న రకం బియ్యం కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని, అవిశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి పాలనను అందిస్తామని తెలిపారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 20 :** మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు అస్వస్థత కు గురికావడంతో శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాలను విద్యార్థుల గదులను పరిశీలించిన అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు సరైన భోజనం అందించాలని యాజమాన్యానికి సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని పాఠశాల పరిసరాల ప్రాంగణంలో ఏవైనా విష కీటకాలు కనబడితే ఇక్కడి వారికి తెలియజేయాలని జిల్లా సంబంధిత ఉన్నత విద్యాధికారులతో



చరవాణిలో మాట్లాడి భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మహిళా జర్నలిస్టుల

# సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం

**-టియు డబ్ల్యూజే మహిళా విభాగం జర్నలిస్టుల వినతి**



**చురకలు విలేఖరి,హైద్రాబాద్, డిసెంబర్,20 :** మీడియా సంస్థల్లో వృత్తి పరంగా మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమాచార శాఖ కమిషనర్ ఎస్. హరీష్, కి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) మహిళా సంక్షేమ కమిటీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం నాడు సచివాలయంలో ఆయన ను కలిసిన ప్రతినిధి బృందం, మహిళా జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. మహిళా జర్నలిస్టులకు తమ వాటా ప్రకారం అక్రెడిటేషన్లు ఇచ్చే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని వారు కోరారు. ప్రతి మీడియా సంస్థలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ అది కూడా అమలు కావడం లేదని వారు విచారం వ్యక్తం చేశారు. విశాఖ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రతి మీడియా సంస్థలోనూ జెండర్ సెన్సిటివిటీ వర్క్ షాప్స్ జరగాలనే నిబంధన కూడా కాగితాలకే పరిమితమైందన్నారు. ఇప్పటినుంచైనా విశాఖ గైడ్‌లైన్స్ ప్రతిచోటా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఐసీసీ గైడ్‌లైన్స్ పాటించని సంస్థలకు అక్రెడిటేషన్లు ఇవ్వరాదనే నిబంధనను తీసుకురావాలని వారు కోరారు. ఐసీసీలో ఇచ్చే ప్రతి కంప్లైంట్ మీడియా అకాడమీ దృష్టికి కూడా తీసుకువచ్చేలా అకాడమీ ఆవరణలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ సంస్థలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల జాబితాను ప్రతి మీడియా సంస్థ కచ్చితంగా ఆరు నెలలకోసారి మీడియా అకాడమీకి సమర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో మహిళా జర్నలిస్టులకు 33 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని, అక్రెడిటేషన్ లతో సంబంధం లేకుండా మహిళా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరీ చేయాలన్నారు. ఆయా మీడియా సంస్థలు పూర్తి స్థాయి మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంపును ఆరు నెలలకోసారి నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మీడియా సంస్థల్లో పనిచేసే మహిళ ఉద్యోగులకు రాత్రివేళల్లో తప్పనిసరిగా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్ళు, ఇబ్బందులు, మహిళా జర్నలిస్టుల భద్రత, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతినిధి బృందం కోరింది. పైఅంశాలపై ప్రభుత్వంతో చర్చించి, విధివిధానాలను రూపొందించి, మహిళా జర్నలిస్టుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిషనర్ హామీ ఇచ్చారు. మహిళా జర్నలిస్టుల సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే మహిళా సంక్షేమ కమిటీ బాధ్యులు కళ్యాణం రాజేశ్వరీ, యశోద, ప్రతిభ, వాకా మంజుల, యన్ రాజేశ్వరి, తరుణ, సాజిదా బేగంలు ఉన్నారు.

# భర్త చనిపోవడంతో అత్తను వెళ్లగొట్టిన కోడలు

**-జగిత్యాల జిల్లా కేంద్రంలో హృదయ విధారకమైన ఘటన**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 20 :** భర్త చనిపోవడంతో తన అత్తను కోడలు ఇంట్లో నుండి వెళ్లగొట్టిన హృదయ విధారకమైన ఘటన జగిత్యాల పట్టణంలో చోటు చేసుకుంది. తనకు ఎలాగైనా న్యాయం చేయాలంటూ వృద్ధురాలు గంగ మల్లమ్మ జగిత్యాల డీఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని విద్యానగర్ కు చెందిన భూపెల్లి గంగ మల్లమ్మకు ముగ్గురు కుమారులు. తన ఆస్తిని కుమారులకు సమానంగా పంచింది. ఆమె బాగోగులు చూసుకొని పోషించే వారికి అదనంగా 9 తులాల బంగారంతో పాటు కొద్దిపాటి పొలం ఇవ్వాలని పెద్దలు నిర్ణయించారు. దాంతో ఆమె చిన్న కొడుకు వద్ద ఉంటుంది. ఇటీవల చిన్న కొడుకు మృతి చెందడంతో తిండి పెట్టకుండా కోడలు, మనవడు ఆమెను ఇంట్లో నుండి వెళ్లగొట్టారు. వృద్ధాప్యంతో నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు న్యాయం చేయాలంటూ పోలీసులను వేడుకుంది.

# వృద్ధురాలిని మోసం చేసిన కేటుగాడు

**-పెన్షన్ ఇస్తానని చెప్పి బంగారం తీసుకొని పరార్**



**చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 20 :** పెన్షన్ ఇప్పిస్తానని వృద్ధురాల్ని మాయ మాటలు చెప్పి మెడలో నగలు ఎత్తుకెళ్లిన ఘటన జగిత్యాల జిల్లాలో కోరుట్ల పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కథలాపూర్ మండలం ధూంపేట గ్రామానికి చెందిన దుప్పల చినగంగు (70) అనే వృద్ధురాలు కోరుట్ల నంది చౌరస్తా వద్ద కూర్చొని ఉండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి అమ్మ నీకు పెన్షన్ వస్తుందా అని అడిగాడు. వృద్ధురాలు వస్తలేదని చెప్పడంతో పెన్షన్ ఇప్పిస్తానని నమ్మబలికి పక్క సందులోకి తీసుకు పోయాడు. వీరితో మరో మహిళ అక్కడికి చేరుకుని మెడలో బంగారం ఉందని, బంగారం ఉంటే పెన్షన్ ఇవ్వరని చెప్పారు. ఒంటిపై బంగారం లేకుండా ఫొటో దిగి పెట్టాలని, అప్పుడే పెన్షన్ వస్తుందని నమ్మించి వృద్ధురాలి చెవులకు ఉన్న ఒక కమ్మ తీసుకొని మరో కమ్మ తీసే క్రమంలో వెళ్లక పోవడంతో మెడకు గల బంగారు చైన్ తీసుకున్నారు. అనంతరం ఇక్కడే కూర్చోమని, ఫొటోగ్రాఫర్ ను తీసుకువస్తామని చెప్పి పరారయ్యారు. ఎంతకీ రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**చురకలు విలేకరి,ముస్తాబాద్ ,డిసెంబర్ 20 :** పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్న సంఘటన ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామ శివారులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై సిహెచ్ గణేష్ కథనం మేరకు మద్దికుంట గ్రామ శివారులో కొంత మంది పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సిహెచ్ గణేష్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. మూడు ద్విచక్రవాహనాలు, 5 మొబైల్ ఫోన్లు ,రూ 9470 నగదును స్వాధీనం చేసుకున్నారు.ఆరుగురు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.దాడులు నిర్వహించిన వారిలో ముస్తాబాద్ మండలం ఎస్ఐ సిహెచ్ గణేష్ ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.